

## జర్నలిస్టుల సంక్షేమానికి

# కృషి చేస్తా: ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

### ఎమ్మెల్యేను కలిసిన నూతన కార్యవర్గ సభ్యులు

**కాప్రా,ఫిబ్రవరి22(నేటి ప్రస్థానం)** జర్నలిస్టుల సమస్యల సంక్షేమానికి కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి అన్నారు. కాప్రా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు శనివారం ఏఎస్ రావు నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన కార్యవర్గాన్ని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి పరిచయం చేశారు. ఎమ్మెల్యే ప్రతి ఒక్కరికి అభినందనలు తెలుపుతూ శాలువాతో స న్మానించారు. ప్రజల సమస్యలపై ప్రతిని త్యం స్పందిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేసే జర్నలిజం గౌరవప్రదమైన వృత్తి అ న్నారు. దీర్ఘకాలికంగా పరిష్కారానికి నోచు కోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు అంది స్తానని భరోసా ఇచ్చారు. జర్నలిస్టులకు అ ండగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇవ్వటం పట్ల కా ప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పటేల్ నరసింహ యాదవ్, దొమ్మాటి కిరణ్ కు మార్ ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి యాటరాజు, ప్రతినిధులు బెలిదే అశోక్, ఎంపల్లి పద్మా రెడ్డి, గుమ్మడి హరిప్రసాద్, శ్రీనివాసరావు, జి.రోజా రాణి, వెంకటా పురం రవి, డి.శ్రీనివాస రావు, గంగి కృష్ణ, వి.రామచంద్ర మూర్తి, ఎన్.నరేష్ నాయి, సురేష్ సాగర్, సింగం రాజు,శ్రీనివాస్ రెడ్డి, మోహన్ రెడ్డి, మమత పాల్గొన్నారు.

## నాగారం మున్సిపాలిటీ కార్యాలయంలో

# బీసీ రీ సర్వేపై అవగాహన సదస్సు






**నాగారం,ఫిబ్రవరి 22(నేటి ప్రస్థానం)** బీసీల కులగణన రీ సర్వేపై నాగారం మున్సిపాలిటీ కార్యాలయంలో శనివారం అవగాహన సదస్సు నిర్వ హించారు. నాగారం మున్సిపాలిటీ మేనేజర్ చం ద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సద స్సుకు ముఖ్య అతిథులుగా జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఝాన్సీ, బీసీ కమిషన్ సభ్యులు బాలలక్ష్మిలు హాజర య్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్య,ఉపాధి రాజకీయ, కులగణన సర్వేలో మిగిలి పోయిన కుటుంబాలకు ప్రభుత్వం మరో అవకాశం కల్పించినందన్నారు. ఈ అవకాశాన్ని గతంలో నమోదు చేసుకొని కుటుంబం వినియోగి ంచుకోవాలని సూచించారు. దేశంలోనే మొట్టమొదట తెలంగాణ ప్రభుత్వం కులగణన సర్వే చేపట్టిందని ఇంకా కొన్ని కుటుంబాలు సర్వేలో మిగిలిపోయినం దున బిసి కమిషన్ తరపున కూడా వారికి అవగాహన కల్పించి పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీ లు, అన్ని కుల సంఘాలు పాల్గొని సర్వే పూర్తి చే యుటకు పర్యటిస్తున్నట్లు తెలియ చేసారు. సమావేశం అనంతరం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని వెంక టరెడ్డి నగర్ కాలనీలో సర్వేలో వివరాలు ఇవ్వటానికి నిరాకరించిన కుటుంబం ఇంటికి వెళ్లి సర్వేపై వారికి ఉన్న అనుమానాలను తొలగించి వారి నుండి సర్వే వివరాలు తీసుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ చంద్రశేఖర్, మేడ్చల్ డి.బి.సి. డబల్యూఓ, మాజీ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యా దవ్, మాజీ సర్పంచ్ గూడూరు అశోక్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, సూర్వి శ్రీనివాస్ గౌడ్, అన్నంరాజు సురేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు సుర్వి స్వప్న గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు పొట్ట శ్రీశైలం, పొట్ట విగ్నేష్, మామిళ్ల శేఖర్ యాదవ్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## వాలీబాల్ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన

# కూకట్ పల్లి శ్రీ చైతన్య స్కూల్

### టోర్నమెంట్ బెస్ట్ ఛాంపియన్‌గా తనీష్



**కూకట్ పల్లి,ఫిబ్రవరి 22(నేటి ప్రస్థానం)** శ్రీ చైతన్య విద్యాసంస్థలలో నిర్వహించిన హైస్కూల్ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌లో కూకట్ పల్లి శాంతినగర్ బ్రాంచ్ శ్రీ చైతన్య స్కూల్ వాలీబాల్ జట్టు విజేతగా నిలిచి ట్రోఫీని కైవసం చేసు కుంది. హైదర్ నగర్‌లో శ్రీ చైతన్య బా య్స్ హాస్టల్ సమీపంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో 13 జట్లు పాల్గొన్నాయి. ఈ టోర్నమెంట్‌లో కూకట్ పల్లి శాంతి నగర్ బ్రాంచ్ శ్రీ చైతన్య స్కూల్ వాలీబాల్ జట్టు మెరుగైన ప్రతిభను కనబరిచి విజే తగా నిలిచింది. ఈ టోర్నమెంట్‌లో తనీ ష్ బెస్ట్ ఛాంపియన్‌గా నిలిచాడు. వాలీ బాల్‌తో పాటు త్రోబల్, బ్యాడ్మింటన్, ర న్నింగ్, షాట్ పుట్ పోటీలను నిర్వ హించారు. వాలీబాల్ టోర్నమెంట్‌లో వి జేతగా నిలిచి కూకట్ పల్లిలోనీ పాఠ శాలకు విచ్చేసిన విజేతలకు పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు.